



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

చేసిన పనులు ధైర్యంగా చెప్పుకునే పార్టీ టీడీపీ. తప్పులు చేసి పరదాలు కట్టుకుని తిరిగే పార్టీ వైసీపీ. ప్రభుత్వ జీవోలు బయటకు రాకుండా దాచిపెట్టారు. తప్పుడు, చీకటి జీవోలను వెబ్‌సైట్‌లో దాచిపెట్టారు. పద్ధతి లేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు. పేదలు లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పేదలను ఆదుకునేందుకు ప్రపంచంలోని తెలుగువారిని అనుసంధానిస్తా. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ-జనసేన గాలి ఉధృతంగా వీస్తోంది. సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్: లోకేష్ 7

ఎన్టీఆర్ యుగపురుషుడు: భువనేశ్వరి 8

వెంకటగిరి, కమలాపురంలో నేడు రా కదలిరా సభలు 11


# మా గెలుపు.. అన్‌స్టాపబుల్!



4,5

- రాష్ట్రంలో టీడీపీ-జనసేన గాలి
- దుర్మార్గపు వైసీపీని తరిమికొట్టాలి
- మహనీయుల గడ్డపై గంజాయి మొలిచింది?
- కూకటి వేళ్లతో పెకలించండి..
- సీఎం పదవికి జగన్ అనర్హుడు
- వేధింపుల వైసీపీకి వడ్డీసహా చెల్లిద్దాం
- బూతులు మాట్లాడేవారికే జగన్ పదవులు
- పాలకులంటే సేవకులన్నది ఎన్టీఆర్ బాట
- అభివృద్ధికి పక్కా ప్రణాళికతో వస్తున్నా..
- గుడివాడ రా..కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

## కౌంట్‌డౌన్ కామెంట్రీ

5



విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహం దేశానికే తలమానికం. ఒక విధంగా ఇది -స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌కు సింబల్.
-సీఎం జగన్

ఓట్లేసిన పాపానికి
గల్లీస్టీవ నియంతా!
ఊచకోత.. ఉసురుతీత
దళితజాతి గుండెకోత!!

బహుజనుల క్షేమంపై
దమనకాండ జరిపినావు!
సామాజిక న్యాయంపై
ఉక్కుపాదమోపినావు!!

ఎస్సీలు, ఎస్టీలు
ఊరిచివరి కేరాఫులె..
పాలననే ప్రశ్నిస్తే
తెగిపడెనే తలకాయలె!!

అటుచూడు.. అంబేద్కరు
కడుపుమండి కదిలొచ్చెను!
కపట రాజకీయాలను
కూకటితో పెకలింమను!!

-మహాదేవ

## మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిద్దాం...!



- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం
- తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత లోకేష్ భేటీలు

8

ఎన్టీఆర్ ఆశయమైన

## పేదరికం లేని సమాజం సాధిస్తాం

- నిమ్మకూరులో చంద్రబాబునాయుడు



6

## దళిత ద్రోహి జగన్!

- అంబేద్కర్ విగ్రహం ముసుగులో చేసిన పాపాలను కప్పెట్టుకునే ఎత్తుగడ
- జగన్ పాలనలో దళితులపై దారుణమైన దమనకాండ
- దళిత జాతికి చరిత్రలో ఎన్నడూ లేని నష్టం
- సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి అభివృద్ధికి, సంక్షేమానికి తూట్లు
- 28కి పైగా సంక్షేమ పథకాలు రద్దు
- నక్కా ఆనంద్‌బాబు బహిరంగ లేఖ

9

రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించడమే ఎన్టీఆర్‌కు అసలైన నివాళి
- చంద్రబాబు

2

## సంక్షేమ రాజ్య సృష్టికర్త ఎన్టీఆర్

తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటారు
- అచ్చెన్నాయుడు

3

## మరణం లేని మహనీయుడు ఎన్టీఆర్: బాలకృష్ణ

7

## సింహపురి ప్రజలకు జగన్‌రెడ్డి నమ్మకద్రోహం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తిలోదకాలు
- సోమశిల, స్వర్ణముఖి ప్రాజెక్టుల పూర్తి హామీ గాలికి!

3




జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 17



# రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం

## ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం: చంద్రబాబు

- ఎన్టీఆర్ స్ఫూర్తిగా 'రా... కదలిరా!' కార్యక్రమానికి పిలుపు ఇచ్చాను
- తిరిగి రామరాజ్య స్థాపనకు అందరం కదలాలి
- ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు సృష్టించారు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికలో నివాళులు అర్పించారు. దేశంలో సంక్షేమపాలనకు ఆద్యుడైన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతికి నివాళులు అంటూ 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలుగు ప్రజలారా రండి. ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ... తిరిగి రామరాజ్య స్థాపనకు ఎన్టీఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలి. అందుకే 'తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా' అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా నేను 'రా... కదలిరా' అని పిలుపునిచ్చాను అని చంద్రబాబు పేర్కొన్నారు. ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది... తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలని టీడీపీ అధినేత ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫొటోని జోడించారు.

# చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరికలు

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ జాతీయ కార్యాలయంలో నేతల ఘన నివాళి






అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టీడీపీలో చేరారు. పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం రైల్వేకోడూరు వైసీపీ నేత ముక్కా రూపానందరెడ్డి, చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దెబాబురావు, శ్రీకాకుళంనకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికి చెందిన పీ.వీ.పవన్‌కుమార్‌రెడ్డి, మడకశిరకు చెందిన యం.వీ రమేష్‌రెడ్డి, తదితరులు టీడీపీ తీర్థం పుచుకున్నారు. వీరికి చంద్రబాబునాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దానికి ముందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో నేతలతో కలిసి ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్త దాతలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, రామ్మోహన్‌నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎం.ఏ. షరీఫ్, కళావెంకట్రావు, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు, పంచుమర్తి అనురాధ, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పార్టీ నేతలు గుండారపు లక్ష్మీదేవి, బత్యాల చెంగల్‌రాయుడు, తదితరులు పాల్గొన్నారు.
















చైతన్యరథం

# సింహపురి ప్రజలకు జగన్‌రెడ్డి నమ్మకద్రోహం

**• ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తిలోదకాలు • సోమశిల, స్వర్ణముఖి ప్రాజెక్టుల పూర్తి హామీ గాలికి!**

## జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 17

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)*

ఎన్నికల సమయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు ఇచ్చిన హామీల విషయంలో జగన్మోహన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారు. పాదయాత్ర సమయంలో ఉమ్మడి నెల్లూరుకు 33హామీలు ఇచ్చిన జగన్... ఒకేఒకటి మాత్రమే పాక్షికంగా అమలుచేశారు. సోమశిల, స్వర్ణ ముఖి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, సోమశిల ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను పూర్తిచేస్తామన్న హామీలను గాలికొదిలేశారు. పులికాట్ సరస్సును అభివృద్ధి చేసి మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి కల్పిస్తామని పట్టించుకోకపోగా, జిఓ 217తో మత్స్యకారుల పొట్టగొట్టేందుకు ప్రయ త్నించారు.కండలేరు నుంచి పైప్ లైన్ల ద్వారా గూడూరు మున్సిపాలిటీకి త్రాగునీరు అందిస్తానన్న హామీని పట్టిం చుకోలేదు. చేనేతల సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేస్తానని పట్టించుకోలేదు. నెల్లూరు శివారు ప్రాంతంలోని 15గ్రామాలను నెల్లూరు నగర పాలక సంస్థలో కలిపి డ్రైనేజీలు, రోడ్లు, త్రాగునీరు సౌకర్యాలు కల్పిస్తానని గాలికొదిలేశారు. సహకార రం గంలోని కోవూరు చక్కెర కర్మాగార కార్మికులకు చెల్లిం చాల్సిన రూ. 22కోట్లుబకాయిలు చెల్లిస్తానని చెప్పి, ఒక్క పైసా విడుదల చేయలేదు. చదువులేనివారు రాష్ట్రంలో ఉండకూడదనే విధంగా చదువుల విప్లవం తీసుకొస్తాన ని చెప్పి, ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనం పేరుతో పేద విద్యార్థులను చదువుకు దూరం చేశారు. జగన్ అండ్ కో కు అడ్డగోలు దోపిడీపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించి, అభివృద్ధిపై కన్నెత్తి చూడలేదు. పెన్నా, స్వర్ణముఖి నదు లనుంచి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వేసి బెంగుళూరు, చెన్నయ్‌లలో అమ్ముకుంటూ వందలకోట్లకు పడగలెత్తా రు.వక్ఫ్ఆస్తులు ఎవరైనా కాజేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పి, వైసిపి ఎమ్మెల్యేలే కబ్జాదారుల అవతారమెత్తి వేలకోట్ల వక్ఫ్ ఆస్తులు కొట్టేశారు. జగన్మోసంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఎన్నికలు ఎప్పుడొచ్చి నా తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

### ఉమ్మడి నెల్లూరు జిల్లా

| | |
|---|---|
| జిల్లాకు జగన్ ఇచ్చిన హామీలు | - 33 |
| పూర్తిగా అమలైనవి | - 0 |
| పాక్షికంగా అమలైనవి | - 1 |
| అమలు చేసిన హామీల శాతం | - 3% |
| అమలు కాని హామీల శాతం | - 97% |




| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | *సూళ్లూరుపేట నియోజకవర్గం - 24.01.2018* | |
| 1. | సోమశిల, స్వర్ణముఖి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. | అమలు కాలేదు |
| 2. | సోమశిల ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను పూర్తిచేస్తాను. | అమలు కాలేదు. |
| 3. | సూళ్లూరుపేట నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా. | అమలు కాలేదు. |
| 4. | పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరి పనులు పూర్తి చేసి సోమశిల ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేసి సాగునీరందిస్తా. | అమలు కాలేదు |
| 5. | సోమశిల, స్వర్ణముఖి ప్రాజెక్టు పంట కాలువలు పూర్తి చేసి 316 చెరువులకు నీరిచ్చి నెల్లూరును సస్యశ్యామలం చేస్తా. | అమలు కాలేదు. |
| 6. | పులికాట్ సరస్సును అభివృద్ధి చేసి మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి కల్పిస్తాం | అమలు కాలేదు |
| 7. | శ్రీసిటీ, మనుకూరు, మాంబట్టు సెజ్‌లలో రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర వాళ్లకు ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ సెజ్‌లలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇస్తాను. | అమలు కాలేదు |
| | *గూడూరు నియోజకవర్గం -తేది.28.01.2018* | |
| 8. | గూడూరు కొత్త టౌన్‌కు-పాత టౌన్‌కు వారధిగా కొత్త ఫ్లైఓవర్ నిర్మిస్తా. | అమలు కాలేదు. |
| 9. | కండలేరు నుంచి పైప్ లైన్ల ద్వారా గూడూరు మున్సిపాలిటీకి త్రాగునీరు అందిస్తా | అమలు కాలేదు |
| 10. | దివిపాలెంలో రూ.3 లక్షలకే 300అడుగుల ఇళ్ళు నిర్మించి పేదలకు ఇస్తా. | అమలు కాలేదు |
| 11. | మహిళలు బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించి వారి చేతిలో పెడుతా. | అమలు కాలేదు |
| 12. | సరుగుడు, నిమ్మ పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాను. | అమలు కాలేదు |
| 13. | నిమ్మకాయలు నిల్వ చేసుకునేందుకు ఒక కోల్డ్ స్టోరేజీ కట్టిస్తాం. | అమలు కాలేదు. |
| | *సర్వేపల్లి నియోజకవర్గం - 31.01.2018* | |
| 14. | నిమ్మ రైతులకు కనీస గిట్టుబాటు ధర పెంచుతాం. | అమలు కాలేదు |
| 15. | చేనేతల సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేస్తా. | అమలు కాలేదు. |
| 16. | కండలేరు నుంచి గొల్లపాలెం వరకు లింక్ కెనాల్ నిర్మిస్తా. | అమలు కాలేదు. |
| | *నెల్లూరు రూరల్ నియోజకవర్గం - 03.02.2018* | |
| 17. | నెల్లూరులోని విక్రమసింహపురి యూనివర్శిటీలోని 200కు పైగా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తా | అమలు కాలేదు |

| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| 18. | నెల్లూరు శివారు ప్రాంతంలోని 15 గ్రామాలను నెల్లూరు నగరపాలక సంస్థలో కలిపి డ్రైనేజీలు, రోడ్లు, త్రాగునీరు సౌకర్యాలు కల్పిస్తా. | అమలు కాలేదు |
| | *ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం, దేవరపాలెం - 04- 02-2018* | |
| 19. | ఆర్యవైశ్యులపై జీఎస్టీ దాడులు చేయం. | అమలు కాలేదు |
| 20. | జీఎస్టీ తగ్గించాలని వైశ్యుల తరపున కేంద్రానికి మీ గొంతుకవినిపిస్తా | అమలు కాలేదు |
| 21. | ఆర్యవైశ్య సత్రాలనువారి చేతికే ఇచ్చి వారే స్వేచ్ఛగా నడుపుకునేందుకు చర్యలు తీసుకుంటా. | అమలు కాలేదు |
| | *కోవూరు నియోజకవర్గం - 05.02.2018* | |
| 22. | సహకార రంగంలోని కోవూరు చక్కెర కర్మాగార కార్మికులకు చెల్లించాల్సిన రూ.22 కోట్లుబకాయిలు చెల్లిస్తా | అమలు కాలేదు |
| 23. | కొడవలూరు సమీపంలోని కిసాన్ సెజ్‌లో ఇఫ్కో ఎరువుల కర్మాగారం తీసుకొస్తా. | అమలు కాలేదు |
| 24. | ముదివర్తిపాలెం-ముదివర్తిల మధ్యలో పెన్నా నదిపై సబ్ మెర్సిబుల్ కాజ్‌వే నిర్మిస్తాం | అమలు కాలేదు |
| 25. | కోకాకోలా, గమేషా ఫ్యాక్టరీలకు నీళ్లు ఆపి రైతులకు సాగునీరు ఇస్తా. | అమలు కాలేదు |
| | *ఆత్మకూరు నియోజకవర్గం - 6.02.2018* | |
| 26. | పెన్నా డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తాం. | అమలు కాలేదు |
| 27. | చదువులేనివారు రాష్ట్రంలో ఉండకూడదనే విధంగా చదువుల విప్లవం తీసుకొస్తా. | అమలు కాలేదు |
| 28. | ప్రత్యేక హెూదా కోసం పార్లమెంటులో వైఎస్ఆర్‌సీపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతుంది. | అమలు కాలేద |
| 29. | ఏపీపీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న 1.42 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా. | అమలు కాలేదు |
| 30. | ప్రొఫెషనల్స్‌తో కమిటీ వేసి ముస్లిం సోదరులైన షేక్‌లు, పఠాన్‌లకు రిజర్వేషన్లు కల్పిస్తాం | అమలు కాలేదు |
| 31. | 80శాతం మంది అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా రూ.1100 కోట్లు విడుదల చేస్తాం | పాక్షిక అమలు |
| 32. | వక్ఫ్ ఆస్తులు ఎవరైనా కాజేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. | అమలు కాలేదు |
| | *కావలి నియోజకవర్గం - 10.02.2018* | |
| 33. | ప్రత్యేకహెూదా సాధించి ప్రతీ జిల్లాను ఒక హైదరాబాద్‌గా మారుస్తా. | అమలు కాలేదు |

## సంక్షేమ రాజ్య సృష్టికర్త ఎన్టీఆర్

### తెలుగువారి కీర్తిని ప్రపంచమంతా చాటారు: అచ్చెన్నాయుడు



అమరావతి: తెలుగునాట సంక్షేమరాజ్యానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయు డు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్క రించుకుని మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ మరణించి 28ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని నినదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే కాదు.. దేశానికే సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. రైతులకు రూ.50కే హార్స్ పవర్ విద్యుత్ ఇవ్వడంతో పాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. నేడు జగన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు దోపిడీకి, వంచనకు గురవు తున్నాయి. రాక్షస పాలనకు చరమగీతం పాటి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతిఒక్కరం కంకణబద్ధులవుదాం. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన బుద్ధిచెబుదామని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

## • కుక్క కాటు.... చెప్పు దెబ్బ •

**నీలివార్త** పోలవరంలో చంద్రబాబు పాపాలను సీఎం జగన్ పై నెట్టడానికి పాడిందే పాడుతున్న రామోజీ

**నిప్పులాంటి నిజం**

- పోలవరంలో చంద్రబాబు పాలనలో అవినీతి జరగలేదని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది నిజం కాదా?
- పోలవరం నిర్మాణ పనులు 70 శాతం చంద్రబాబు పూర్తి చేశారనేది జగమెరిగిన సత్యం.
- 2019 తరువాత టీడీపీ పాలన కొనసాగి ఉంటే ఈసరికే పోలవరం పూర్తి చేయబడి నదుల అనుసంధానం జరిగి ఉండేది. రాష్ట్ర రైతాంగం కరువు బారినపడి ఉండేది కాదు.
- 960 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు పూర్తి అయి ఉండేది.
- కేంద్రం వద్దంటున్నా జగన్ కమిషన్ల కోసం పోలవరాన్ని రివర్స్ టెండర్ కు బలిపెట్టారు.
- నీతి ఆయోగ్ నియమించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం రివర్స్ టెండర్ వల్ల పోలవరం పనులు ఏడాది పాటు అలస్యమయి డయాఫ్రంవాల్ దెబ్బతిన్నదని నిర్ధారించింది.
- నిర్వాసితులైన ఆదివాసులకిచ్చే పరిహారంలో జగన్‌రెడ్డి ప్రభు త్వం రూ.100కోట్ల అవినీతికి పాల్పడిందని హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది నిజం.
- జగన్‌రెడ్డి పోలవరం పాపాలను చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పించడం జగన్‌రెడ్డి నైజం. అందుకే అవినీతి సొమ్ముతో సాక్షి మీడియాసృష్టించారు జగన్.



- తన కష్టార్జితంతో పత్రికా విలువలతో ప్రజాపక్షం వహించిన ఈనాడు, రామోజీపై నీలిమీడియా నిందలను ప్రజలు విశ్వసించరు.

# మా గెలుపు.. అన్‌స్టాపబుల్!

- రాష్ట్రంలో టీడీపీ-జనసేన గాలి
- దుర్మార్గపు వైసీపీని తరిమికొట్టాలి
- మహనీయుల గడ్డపై గంజాయి మొలిచింది?
- కూకటి వేళ్లతో పెకలించండి..
- సీఎం పదవికి జగన్ అనర్హుడు
- వేధింపుల వైసీపీకి బడితపూజ చెల్లిద్దాం
- బూతులు మాట్లాడేవారికే జగన్ పదవులు
- పాలకులంటే సేవకులన్నది ఎన్టీఆర్ బాట
- అభివృద్ధికి పక్కా ప్రణాళికతో వస్తున్నా..
- గుడివాడ రా.. కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు



[illegible]

## మహామహులు పుట్టిన గడ్డలో..

[illegible]

## సీఎం పదవికి జగన్ అనర్హుడు

[illegible]

## నాడు ముద్దులు.. నేడు గుద్దులు

[illegible]

## జవాబే చెప్పా..

[illegible]

## అధికారమంటే అతనికి దోపిడీ..

[illegible]

## బిడ్డ కాదు, క్యాన్సర్ గడ్డ

[illegible]

## ఎక్కడ విశ్వసనీయత?

[illegible]

## జాబ్ రావాలంటే..

[illegible]

- (మిగతా వివరాలు 5లో)

# తెలుగుజాతి ఖ్యాతి ఎన్టీఆర్: లోకేష్

మంగళగిరి: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో ఆయనకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య పాల్గొన్నారు. తెలుగుజాతి ఖ్యాతి మహా నాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నానని అనంతరమయింది ఎక్స్‌లో లోకేష్ పేర్కొన్నారు. కోట్లాది హృదయాల్లో కొలువైన తారక రామ అన్నయ్యకి జోహార్లు చెబుతున్నామన్నారు.

**రక్త దానం..**

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉండవల్లి లోని తన నివాసం లో ఏర్పాటు చేసిన శిబిరంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రక్త దానంచేశారు.రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఆయన పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.















# మరణం లేని మహనీయుడు ఎన్టీఆర్: బాలకృష్ణ

- ఆయన జీవన విధానం భగవంతుడి మార్గం
- ఆయనలాంటి నటధీరుడు ఎక్కడా కానరాడని వ్యాఖ్య
- ప్రతి తెలుగు బిడ్డకు రాజకీయం నేర్పిన నాయకుడని కితాబు
- టీడీపీకి మరింత వైభవం తీసుకొచ్చేలా శ్రమిద్దామని పిలుపు



హైదరాబాద్: పేదల సంక్షేమం కోసం దివంగత ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని సినీ నటుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ అంటే నవరస నటనకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించారు. వీరిలో నందమూరి రామకృష్ణ, సుహాసిని, తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జయంతి వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించడానికి వచ్చామని చెప్పారు. ఒక పరమార్థం కోసం, సమాజాన్ని ఉద్ధరించడం కోసం కొందరు పుడతారని, వారికి మరణం ఉండదని... అలాంటి వ్యక్తుల్లో ఎన్టీఆర్ ఒకరని చెప్పారు. ఆయన జీవన విధానమే భగవంతుడి మార్గమని అన్నారు. అన్ని వర్గాలకు ఆయన దేవుడని తెలిపారు. ఆయన దగ్గర ఒక అగ్నికణమని చెప్పారు.

మహోన్నతమైన ఆశయాలు రూపొందించిన ఎన్టీఆర్ ఒక ఇంటి పేరు బాలయ్య అన్నారు. నటుడిగా అనితరసాధ్యమైన ఎన్నో పాత్రలను పోషించారని చెప్పారు. అలాంటి నటుడిని ఎక్కడా చూడలేదని అన్నారు. సినిమాలే కాకుండా, తెలుగుదేశం పార్టీని స్థాపించి, ప్రతి తెలుగు బిడ్డకు రాజకీయాలంటే ఏమిటో నేర్పిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాజకీయాల పట్ల ప్రజల్లో ఒక అవగాహన కల్పించారని చెప్పారు.

ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇప్పటికీ ఎందరో అమలు చేస్తున్నారని బాలయ్య అన్నారు. ప్రజలకు అన్నం పెట్టిన రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిన అన్న, యువత జీవితాలలో వెలుగులు నింపిన పెద్దన్న. ఎన్టీఆర్ అని చెప్పారు. విప్లవాత్మక సామాజిక మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం, తాలూకాలను మండలాలుగా చేయడం, సహకార వ్యవస్థ ద్వారా రైతులకు మేలు చేయడం, మహిళా విశ్వవిద్యాలయం, గురుకుల విద్యా విధానం, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, జోగిని, దేవదాసి వ్యవస్థలను రద్దు చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన ఘనతలు ఎన్నో ఉన్నాయని అన్నారు.

దేవుని భూమి పైన ఉన్నట్లుగా దేశ వ్యాప్తంగా 11 లక్షల మంది రైతులకు భూమి శిస్తు రద్దు చేయించారని బాలకృష్ణ చెప్పారు. ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల వారు ఈరోజు ఆయన వర్ధంతిని జరుపుకుంటున్నారని చెప్పారు. ఆయన స్థాపించిన టీడీపీకి మరింత వైభవం తీసుకొచ్చేలా అందరం శ్రమిద్దామని పిలుపునిచ్చారు.

# మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిద్దాం...!

## ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

## తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత లోకేష్ భేటీ









మంగళగిరి: అన్ని అవకాశాలున్నప్పటికీ కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకోసం అన్నివర్గాలు కలిసి రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోరారు. మంగళగిరి పరిధిలోని తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం నాడు మంగళగిరికి చెందిన ప్రముఖులు పొట్టి గిరిజ, ప్రగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 31వ వార్డులో నివాసముంటున్న వైద్య దంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆది నారాయణ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరుడు కిరాణా వ్యాపారులుగా స్థిరపడ్డారు.

ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న దృష్టికొచ్చిన సమస్యలను లోకేష్ దాకా తెచ్చారు. వైద్యులుగా నిత్యం పదులాది మందికి సేవలందిస్తున్న గిరిజ,ఆదినారాయణలను అభినందించిన యువనేత.. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో వైద్యసేవలు విస్తృతం చేసేందుకు మీవంటి వారి సహకారం తీసుకుంటామని చెప్పారు. తర్వాత 14వవార్డుకు చెందిన ప్రగడ రాజశేఖర్‌ను వారి ఇంటివద్దకు వెళ్లి కలుసు కున్నారు. రాజశేఖర్ తాత ప్రగడ బాలనాగు సీకే ఎమ్మె కేపసిటీ గ్రానిస ఏర్పాటుచేసి విద్యాదాతగా పేరొందారు. రాజశేఖర్ కుటుంబం మంగళగిరిలో అతిపెద్ద యార్న్ ఎక్స్‌పోర్టర్స్ గా చేనేత వ్యాపారరంగంలో ఉన్నారు. ఈ సందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లోకేష్ దృష్టికి రాజశేఖర్ తీసుకురాగా, తాను వచ్చాక సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో ... సమస్యలను శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజ్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజశేఖర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. మంగళగిరి అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చివరిగా 16వవార్డుకు చెందిన తెంపల్లి రాఘవేంద్రరావును ఆయన నివాసంలో కలుసు కున్నారు. రాఘవేంద్రరావు విజయవాడలో టీవీఎస్ ఎలక్ట్రికల్ కంపెనీ అధినేతగా, దేశవ్యాప్తంగా వివిధ కంపెనీలకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అన్నిరకాల వనరులు, అవకాశాలున్న మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకు అన్నివర్గాలు కలిసి రావాలని లోకేష్ కోరారు.















# ఎన్టీఆర్ యుగపురుషుడు: భువనేశ్వరి

హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద గురువారం ఉదయం ఆయన కుమార్తె నారా భువనేశ్వరి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్టీఆర్ యుగపురుషుడని కీర్తించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేసినట్లు చెప్పారు. సినిమా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.

**క్రమశిక్షణకు మారుపేరు**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కుమార్తె, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ తన తండ్రి ఎన్టీఆర్ క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి రోజున ప్రతిఏటా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సేవాభావంతో ఎన్టీఆర్ ట్రస్ట్ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.



## నీకు సిగ్గు లేకపోతే మీ నాయకుడికైనా ఉండాలి కదా?

### కొడాలి నానిపై వర్ల రామయ్య ఫైర్



గుడివాడలో ఎన్టీఆర్ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానిపై టీడీపీ నేత వర్ల రామయ్య మండిపడ్డారు. గుడివాడలో టీడీపీకి పోటీగా ఎన్టీఆర్ వర్థంతి కార్యక్రమం చేయడానికి కొడాలి నానికి సిగ్గు, శరం ఉన్నాయా అని ప్రశ్నించారు. గురువారం మీడియాతో వర్ల మాట్లాడుతూ నానికి సిగ్గు లేకపోతే వాళ్ల నాయకుడికైనా ఉండాలి కదా అని తప్పుబట్టారు. వైసీపీ వాళ్లు ఎన్టీఆర్ అభిమానులా? అని వర్ల రామయ్య ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు వైఎస్సార్ వర్థంతిని చేస్తున్నారా అని అడిగారు. ఎన్టీఆర్ వర్థంతిని వైసీపీ వాళ్లు చేస్తుంటే... జగన్ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ కార్యక్రమానికి వైసీపీ వాళ్లకు పోలీసులు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం మారడానికి మరో 84రోజులు మాత్రమే ఉందనే విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ నేతలకు చుట్టాలుగా పోలీసులు పని చేయరాదని చెప్పారు.

ఎన్టీఆర్‌కు గుడివాడ ఎంతో ఇష్టమైన ఊరు అని... అందుకే ఇక్కడ'రా.. కదలిరా'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వర్ల అన్నారు. విధ్వంసం, అరాచకమే వైసీపీ విధానమని విమర్శించారు.

## వైసీపీ కోవర్టుగా కేశినేని నాని

### చంద్రబాబు గెంటేశాక ఆ పార్టీలోకి..

### - బుద్దా వెంకన్న విమర్శలు



విజయవాడ ఎంపీ కేశినేని నానిపై తెలుగుదేశంపార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నుంచి ఎంపీగా గెలిచి వైసీపీ కోవర్టుగా పనిచేశారని సంచలన ఆరోపణలు చేశారు. 2017లో టీడీపీలో చేరేందుకు విజయవాడ నగరానికి చెందిన ఒక యువనేత ప్రయత్నించారని వెంకన్న తెలిపారు. ఆ నేతకు టీడీపీలో చేరొద్దని కేశినేని నాని చెప్పినట్లుగా తర్వాత తెలిసిందన్నారు. అప్పటి నుంచి వైసీపీ కోవర్టుగా కేశినేని నాని పనిచేస్తున్నారని బుద్దా వెంకన్న విమర్శించారు. చంద్రబాబు గెంటేశాక ఆ పార్టీలోకి వెళ్లారన్నారు. కేశినేని నాని పచ్చి మోసగాడు అంటూ తీవ్ర విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీలో అవినీతికి పాల్పడింది ఎవరో తెలియ జేయాలని కోరారు. పేరు చెప్పే ధైర్యం లేకుంటే మాట్లాడొద్దని కేశినేనికి సూచించారు.

కేశినేని ఓ పార్టీలో స్థిరంగా ఉండరని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి చిరంజీవి బయటకు గెంటేశారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు మెడ పట్టుకుని బయటకు గెంటేశారని వివరించారు. వైసీపీలో చేరిన తర్వాత జగన్ కూడా తన్ని తరిమేయడం ఖాయం అని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కేశినేని నానిని ఓడించి తీరతామని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

## కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలి

### - నిరాహార దీక్షకు దిగిన తల్లి, సోదరుడు

విజయవాడ: కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను నిరపరాధి అని అతని తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బరాజు చెబుతున్నారు. శ్రీనుకు న్యాయం చేయాలంటూ ఆమరణదీక్షకు దిగారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీను కు బెయిల్ కోసం తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బరాజు గురువారం నుంచి ఆమరణ నిరాహా దీక్ష ప్రారంభించారు. పబ్లిక్ ప్లేస్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. వారిద్దరూ ఇంట్లోనే దీక్షకు పూనుకున్నారు. తన కొడుక్కి న్యాయం జరిగే వరకు.. తన ప్రాణాలు పోయినా లెక్క చేయనని అన్నారు శ్రీను తల్లి సావిత్రి. న్యాయం కోసమే తాను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు.


విజయవాడ ధర్నా చౌక్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు జనవరి 12వ తేదీన పోలీసుల అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, పోలీసులు ఆమె దీక్షకు అనుమతి ఇవ్వలేదు. దాంతో.. ఇంట్లోనే దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించింది శ్రీను తల్లి సావిత్రి. ప్రాణం ఉన్న అంబేద్కర్ వారసుడిని జైల్లో నిర్బంధించి.. ప్రాణం లేని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరించడం దళితులకు చేస్తున్న ద్రోహం అని శ్రీను సోదరుడు సుబ్బరాజు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ, గుణదల మేరీ మాత తమకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దళిత, మైనారిటీ ప్రజా సంఘాలు తమకు మద్దతివ్వాలని వేడుకున్నారు.

## వెంకటగిరి, కమలాపురంలో

# నేడు రా కదలిరా సభలు


### రేపు అరకు, మండపేటలో..

అమరావతి: రాష్ట్ర ప్రజలను ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా -చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు మహాప్రభంజనమై సాగుతున్నాయి. సీఎం జగన్ వైఖరిని, వైసీపీ పాలనలోని వైఫల్యాలను ఏకిపారేస్తున్న చంద్రబాబు.. శుక్రవారం తిరుపతి, కడప జిల్లాల్లో నిర్వహిస్తున్న రా కదలిరా కార్యక్రమాలకు హాజరవుతారు. ఉండవల్లిలోని ఆయన నివాసంనుంచి శుక్రవారం ఉదయం 10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి తిరుపతి జిల్లా వెంకటగిరి చేరుకుంటారు. వెంకటగిరి విశ్వోదయ మైదానంలో హెలికాప్టర్ దిగి రోడ్డుమార్గంలో ఎస్ఆర్ఎల్ కన్వెన్షన్ పక్కనున్న మైదానానికి చేరుకుని 11.45 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు రా కదలిరా సభలో పాల్గొంటారు. అనంతరం హెలీకాప్టర్‌లో కడప జిల్లాలోని కమలాపురం చేరుకుంటారు. మధ్యాహ్నం 2.45 గంటల నుంచి సాయంత్రం 4.15 వరకు కమలాపురంలో సీఎస్ఐ చర్చివద్ద నిర్వహించే రా కదలిరా సభకు హాజరవుతారు. అనంతరం రోడ్డుమార్గాన కడప ఎయిర్‌పోర్టుకు, అక్కడ నుండి విమానంలో హైదరాబాద్‌కు చేరుకుని సాయంత్రం 6.45కి జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకుంటారు. శనివారం (20న) ఉదయం 9.45కు బయలుదేరి హైదరాబాద్ నుంచి విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడినుంచి హెలీకాప్టర్ ద్వారా 11.40కి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు అరకులో నిర్వహించే రా కదలిరా సభ అనంతరం తిరిగి హెలీకాప్టర్‌లో కోనసీమ జిల్లా మండపేట చేరుకుంటారు. మధ్యాహ్నం 3.15 గంటలనుంచి సాయంత్రం 4.30 వరకు మండపేటలో రా కదలిరా సభకు హాజరవుతారు. అనంతరం మండపేట నుంచి హెలీకాప్టర్‌లో రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు చేరుకుని -అక్కడినుంచి విమాన మార్గంలో సాయంత్రం 6.50 గంటలకు హైదరాబాద్‌కు వెళ్తారు.



# మళ్లీ దళిత ఎమ్మెల్యేలపైనే వేటు

- ఈసారి నలుగురి సీట్లు గల్లంతు
- ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు స్థానచలనం
- నాలుగో జాబితా విడుదల చేసిన వైసీపీ



అమరావతి, చైతన్యరథం: నియోజకవర్గ ఇంఛార్జుల మార్పుల్లో భాగంగా వైసీపీ తన నాలుగో జాబితాను విడుదల చేసింది. ఈసారి జాబితాలో ఒక ఎంపి, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్త ఇంఛార్జ్‌లను ప్రకటిం చగా అందులో ఎనిమిది నియోజకవర్గాలు ఎస్సీలకే చెందినవి కావడం గమనార్హం. ప్రజల్లో వ్యతిరేక ఉందనే కారణంతో జగన్‌రెడ్డి మరోసారి దళిత ఎమ్మెల్యేపైనే వేటు వేశాడు. ఈసారి తొమ్మిది మంది జాబితాలో నలుగురు దళిత ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించాడు. నాలుగు చోట్ల ఇంఛార్జ్‌లను వేరే చోటకు మార్చాడు. ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు కూడా స్థానచలనం తప్పలేదు. మరోవైపు కనిగిరిలో బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్‌ను కూడా నియోజకవర్గ ఇంఛార్జ్ పోస్టు నుండి తప్పించారు. పూర్తిగా టిక్కెట్ నిరాకరించిన ఎమ్మెల్యేల్లో శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, నంది కొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణ నిధి, మడక శిర ఎమ్మెల్యే ఎం.తిప్పేస్వామి ఉన్నారు. ఇక జగన్‌కు వీరవిధేయుడిగా పేరుగాంచిన మంత్రి నారాయణస్వామికి కూడా స్థానచలనం తప్పలేదు. జీడీనెల్లూరు ఎమ్మెల్యేగా ఉన్న ఈయన్ని చిత్తూరు ఎంపి స్థానానికి ఇంఛార్జ్‌గా నియమించారు. అక్కడ ఎంపిగా ఉన్న ఎన్.రెడ్డప్పను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంఛార్జ్‌గా మార్చారు. అత్యంత వివాదస్పదంగా మారి, తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న హెూంమంత్రి తానేటి వనితను కొవ్వూరు నియోజకవర్గం నుండి గోపాలపురం నియోజకవర్గానికి మార్చా రు. ప్రస్తుతం గోపాలపురం ఎమ్మెల్యేగా ఉన్న తలారి వెంకట్రావును కొవ్వూరుకు మార్చారు. గత మూడు జాబితాల్లో 50మంది అసెంబ్లీ ఇంఛార్జ్‌లను, తొమ్మిది మంది ఎంపీ ఇంఛార్జ్‌లను మార్చగా ఇప్పుడు కొత్తగా మరో ఎనిమిది మంది ఎమ్మెల్యే నియోజకవర్గాల ఇంఛార్జ్‌లను, ఒక ఎంపీ ఇంఛార్జ్‌ను మార్చారు. ఇదే చివరి జాబితా కాదని, మళ్లీ తాము పరిశీలించుకొని నిర్ణయం తీసుకుంటామని నాలుగో జాబితా విడుదల చేస్తూ మంత్రి బొత్స ప్రకటించారు. దీంతో ఇంకా కొన్ని జాబితాలు వైసీపీ అధినాయ కత్వం నుండి వెలువడే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

### వైసీపీ ఇన్‌ఛార్జ్‌ల నాలుగో జాబితా

| | |
|---|---|
| చిత్తూరు ఎంపీ | - నారాయణస్వామి |
| జి.డి.నెల్లూరు(ఎస్సీ) | - ఎన్.రెడ్డప్ప |
| శింగనమల(ఎస్సీ) | - ఎం.వీరాంజనేయులు |
| నందికొట్కూరు(ఎస్సీ) | - డా.సుధీర్‌దారా |
| తిరువూరు(ఎస్సీ) | - నల్లగట్ల స్వామిదాస్ |
| మడకశిర(ఎస్సీ) | - ఈర లక్కప్ప |
| కొవ్వూరు(ఎస్సీ) | - తలారి వెంకట్రావు |
| గోపాలపురం(ఎస్సీ) | - తానేటి వనిత |
| కనిగిరి | - దద్దాల నారాయణ యాదవ్ |

# మాకు దేవుడంటే ఎన్టీఆరే

### - హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ

హైదరాబాద్: తెలుగువారికి దేవుడు అంటే ఎన్టీఆరేనని దర్శకుడు ప్రశాంత్ వర్మ అన్నారు. తాజా సూపర్ హిట్ 'హనుమాన్'తో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రశాంత్ వర్మ. చిన్న బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ సినిమా ఇప్పటికే రూ. 100 కోట్ల వసూళ్లు సాధించింది. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారతీయ ఇతిహాసాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో రామాయణం, మహాభారతం ఆధారంగా ఎన్నో చిత్రాలు వచ్చాయి. నందమూరి తారక రామారావు ఇలాంటివి ఎన్నో చేశారు. కానీ, ఎప్పుడూ విమర్శలు ఎదుర్కోలేదు. ఆయన సినిమా విడుదలైనప్పుడు ప్రేక్షకులు పండగ చేసుకునేవాళ్లు. మాకు ఎన్టీఆరే కృష్ణుడు, రాముడు. చాలా ఇళ్లల్లో దేవుడి విగ్రహాలతో పాటు ఆయన పోస్టర్లు ఉంటాయి. టాలీవుడ్ సినిమాల్లో దేవుళ్లను ఎప్పుడూ తప్పుగా చూపించలేదు. నేను ఈ జోనర్‌లో వచ్చిన చిత్రాలన్నీ చూస్తాను. కొన్ని చూసినప్పుడు సినిమా ఎలా తీయాలో నేర్చుకుంటే. మరికొన్నిటిని చూసి ఎలా తీయకూడదో తెలుసుకున్నా. ఇలాంటివి సున్నితమైన అంశాలు. జాగ్రత్తగా తెరకెక్కించాలి. నేను ఇతర దర్శకుల గురించి మాట్లాడాలని అనుకోవడం లేదు. మన సంస్కృతిని, చరిత్రను ఎప్పుడూ తప్పుగా చూపించను. రామాయణ, మహాభారతాలను నేటి ప్రేక్షకులకు నా శైలిలో చెప్పాలనుకుంటున్నా. కానీ, వాటిని తీసేంత అనుభవం నాకు లేదు. అందుకే వాటి స్ఫూర్తితో కొత్తగా కల్పిత కథలను రూపొందిస్తున్నా. మా దగ్గర ఎక్కువ బడ్జెట్ లేదు... కానీ, కావల్సినంత సమయం ఉంది. అందుకే ప్రణాళిక ప్రకారం తెరకెక్కించాం. వీఎఫ్ఎక్స్ కోసం పెద్ద చిత్రాల కంటే ఎక్కువ సమయం తీసుకున్నాం. హాలీవుడ్‌లో సూపర్ హీరోల సినిమాల్లో చూపించే శక్తుల కంటే ఎక్కువ మన దేవుళ్ల దగ్గర ఉన్నాయి. అలాంటి పాత్రలే మన ఇతిహాసాల్లోనూ కనిపిస్తాయి. హనుమాన్ కూడా అలాంటి శక్తిమంతమైన పాత్రే. నేను సూపర్ హీరోల సినిమాలను తీయాలని నిర్ణయించుకున్నప్పుడు హనుమంతుడితోనే ప్రారంభించాలనుకున్నా. అదే చేశానని ప్రశాంత్ వర్మ చెప్పారు.



చైతన్యరథం

# భారతి గారి దొంగ పేపరు తప్పుడు రాతలు!

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ తనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కానీ ద్విసభ్య ధర్మాసనంలోని ఇద్దరు జడ్జిలు జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది మధ్య తీర్పులో ఏకాభిప్రాయం కుదరలేదు. భిన్నాభిప్రాయాలు వెల్లడించారు. ప్రతిపక్ష నాయకుడి హొదాలో చంద్రబాబుకు 17 ఏ వర్తిస్తుందని జస్టిస్ అనిరుధ్ బోస్ చెప్పగా, చంద్రబాబుకు 17ఏ వర్తించదు అని జస్టిస్ బేలా త్రివేది వెల్లడించారు. ఇలా భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఈ కేసు విచారణ బాధ్యతను విస్తృత ధర్మాసనం ముందుకు ప్రతిపాదించింది. ఇరువురు న్యాయమూర్తుల తీర్పులు ఒకదాని కొకటి పూర్తి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. జస్టిస్ అనిరుధ్ బోస్ తీర్పులో.. అవినీతి నిరోధక చట్టం 1988లోని సెక్షన్ 17ఏ చంద్రబాబుకు వర్తిస్తుంది. పదవిలో ఉన్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపితే అది చట్ట విరుద్ధం అవుతుంది. 1988 చట్టంలోని సెక్షన్ 13(1) (సి), సెక్షన్ 13 (1) (డి), సెక్షన్ 13 (2) కిందికి వచ్చే నేరారోపణలపై తగిన (గవర్నర్) అనుమతులు తీసుకోకుండా చంద్రబాబును విచారించలేరు. ఈ కేసులో చంద్రబాబును విచారించాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అనుమతి తీసుకోవచ్చు. ఆ మేరకు అనుమతి కోసం సంబంధిత వర్గాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అని వివరించారు. అయితే జస్టిస్ బేలా త్రివేది తన సహ న్యాయమూర్తి జస్టిస్ అనిరుధ్ బోస్ తీర్పును వ్యతిరేకిస్తూ 2018 తర్వాత జరిగిన నేరాలకు మాత్రమే 17ఏ వర్తిస్తుందని స్పష్టం చేశారు. 2018లో చట్ట సవరణ జరగగా అంతకుముందు జరిగిన నేరాలకు దీన్ని వర్తింపజేయలేరని తెలిపారు. అవినీతి ప్రజాప్రతినిధులకు ప్రయోజనం కలిగించడం సెక్షన్ 17ఏ లక్ష్యం కాదని మాత్రమే అన్నారు.

**జడ్జీలు చెప్పింది ఏమిటి? రోత పేపరు రాసిన రాతలు ఏమిటి?**

కానీ స్కిల్ దొంగ బాబే అని, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబే అవినీతి తిమింగలం అని మరోసారి నిగ్గు తేలిందని, యువతకు నైపుణ్య శిక్షణ పేరిట ఆయన సాగించిన బాగోతం చూసి యావత్ దేశం అవాక్కయిందని, బాబు పై స్కిల్ కేసును కొట్టెయ్యలేం అని, సీఐడి ఎఫ్ఐఆర్ సరైందే, దాన్ని కొట్టెయ్యాలనడం సరికాదని స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో సుప్రీంకోర్టు విస్పష్ట తీర్పు ఇచ్చిందని, సాక్ష్యాధారాలు బలంగా ఉన్నందునే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోలేదని, ప్రాజెక్టు రూప కల్పన నుండి నిధులు కొల్లగొట్టడం వరకు అంతా బాబే అని భారతి దొంగ పేపరు దొంగ రాతలు రాయడం సిగ్గుచేటు. సుప్రీంకోర్టులో జడ్జీలు చెప్పింది ఏమిటి? రోత పేపరు రాసిన రాతలు ఏమిటి? ఆ పేపర్ ను దినపత్రిక అనాలో? లేక టిష్యూ పేపర్ అనాలో అర్ధం కావడం లేదు. సుప్రీంకోర్టు తీర్పును కూడా తన యజమాని రాజకీయ అవసరాలకు వాడుకోవడానికి ఆ రోత పత్రిక దిగజారి రోత రాతలు రాస్తోంది. ఒక్క భారతి గారి దొంగ పత్రిక సాక్షి తప్ప మిగిలిన పత్రికలన్నీ సుప్రీంకోర్టులో జడ్జీలు చెప్పిందే రాశాయి.

కోర్టు తీర్పును ఎవరికీ వారు వారికి అనుకూలంగా మలుచుకోవడానికి వీలు లేదు. పూర్తిగా రాత పూర్వకమైన ఆధారాలతో కోర్టు తీర్పు వుంది. అసలు అంశం ఏమిటి? ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు ప్రకారం సెక్షన్ 17 ఏ వర్తిస్తుందా.. వర్తించదా అనేది అంశం. ఈ అంశం పై ఇద్దరు జడ్జీలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇద్దరు జడ్జీలు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చెయ్యడంతో మూడో బెంచ్ (లార్జర్ బెంచ్) కు రెఫర్ చెయ్యాలని తీర్పు చెప్పారు. దీనిపై దిక్కుమాలిన వైసిపి నాయకులు చంద్రబాబు ను అవినీతి పరుడని తిట్టడం, ఆయనకు శిక్ష పడినట్లు చెప్పడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. చంద్రబాబు కు శిక్ష తప్పదని, అవినీతికి పాల్పడిన బాబు అని అడిషనల్ అడ్వకేట్ జనరల్ స్థాయిలో ఉండి ప్రజల సొమ్ము జీతంగా తీసుకొంటూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వైసిపి కార్యకర్త లా మాట్లాడటం సిగ్గుచేటు. స్కిల్ కేసులో 3,300 కోట్లు కుంభకోణం అని, తర్వాత 317 కోట్లని, చివరికి 27 కోట్లు పార్టీ ఖాతాలోకి వచ్చాయని ఆరోపించిన పొన్నవోలు సుధాకర్ రెడ్డికి సాక్ష్యాలు చూపే ధైర్యముందా?

**హైకోర్టులో ప్రాథమిక ఆధారాలు కూడా చూపలేక పోయింది నిజంకాదా?**

పోయే కాలం దగ్గర పడుతున్న కొద్దీ అసహనంతో దిక్కు తోచక దిక్కుమాలిన భారతి గారి పత్రిక లో దిక్కుమాలిన రాతలు రాస్తున్నారు. దొంగ పేపర్ ఉందని దొంగ రాతలు రాశారు. అవినీతి, అబద్దాలతో పుట్టిన పత్రిక అబద్ధాలతోనే బతుకుతోంది. రాయడానికి కూడా ఇంగితం ఉండాలి. చేతిలో రోత పేపర్ ఉందని ఏది ఐడితే అది రాస్తే సరిపోతుంది అనుకొంటున్నారా? సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి భారతి గారి దొంగ సాక్షి దిగజారింది. లక్షలాది మందికి శిక్షణ ఇచ్చి, వేలాది మందికి ఉపాధి కల్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు కూడా అందుకున్న స్కిల్ డెవలెప్‌మెంట్ ప్రాజెక్టులో వాస్తవాలను సమాధి చేసేందుకు కుట్ర చేస్తున్నారు. గతిమాలిన జగన్ ప్రభుత్వం, భారతి రోతపత్రిక, సీఐడీ అధికారులు, పేటీఎం బ్యాచ్‌లు, ప్రభుత్వ న్యాయవాదులది అసత్యాల ప్రచారమే అజెండాగా ఉంది.

స్కిల్ డేవలప్‌మెంట్ కేసులో లబ్ధిదారుడు చంద్రబాబు అని ఆరోపించిన సిఐడి ఛీఫ్, అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు.. నిధులు చంద్రబాబు చేరినట్లు హైకోర్టులో ప్రాథమిక ఆధారాలు కూడా చూపలేకపోయింది నిజంకాదా? ఆధారాలు లేకపోయినా జగన్ కళ్ళల్లో ఆనందం చూసేందుకు దిక్కుమాలిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి చంద్రబాబు పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రపంచ ఆర్థిక ఉగ్రవాదిగా పేరుపడ్డ జగన్ రెడ్డి దొంగ పేపర్ నవ్వి పోదురు గాక నాకేమిటి సిగ్గు అన్న చందంగా దొంగ రాతలు రాస్తున్నది. మళ్లీ అధికారంలోకి రావడం కోసం జగన్ ఆడుతున్న జగన్నాటకాలు గుర్తించలేనంత అమాయకులు కాదు ప్రజలు. తనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులమాలనే రాజకీయ పైత్యం విపరీతంగా పెరిగి పోయి రోత రాజకీయాలు చేస్తున్నారు. లక్ష కోట్లు ప్రజాధనం లూటీ చేసిన జగన్ రెడ్డి ఇంగితం లేకుండా చంద్రబాబు ని అవినీతి పరుడని రాయడం అంటే ఇంతకన్నా నీతిబాహ్యత ఏముంటుంది.

**దొంగ పత్రిక రోత రాతలు రాయడం చూసి జనం ఛీ కొడుతున్నారు,**

2004లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు అప్పులు తీర్చడం కోసం సొంత ఇంటిని కూడా అమ్మకానికి పెట్టిన కుటుంబం, అధికారాన్ని అడ్డుపెట్టుకొని 60 కి పైగా షెల్ కంపెనీలను పెట్టడం, సొంత పత్రిక, టీవీ ఛానల్ ప్రారంభించడమే కాదు సిమెంట్ పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు, రాష్ట్రానికో ప్యాలెస్ నిర్మించుకున్నది నిజం కాదా ? భారతి గారి దొంగ పత్రికకు ఇది అవినీతి గా కనపడటం లేదా? జనాన్ని దోచి కేవలం ఐదేళ్లలోనే వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకున్న జగన్ రెడ్డి భార్య భారతి గారి దొంగ పత్రికలో మచ్చ లేని చంద్రబాబుని స్కిల్ దొంగ బాబే అని, అవినీతి తిమింగలం అని రోత రాతలు రాయడం చూసి జనం ఛీ కొడుతున్నారు.

డొల్ల కంపెనీలు సృష్టించి నిధుల సమీకరణ కోసం మనీలాండరింగ్ వంటి తీవ్ర నేరాలకు, ఐపిసి 120 బి, రెడ్ విత్ 409, 468, 471, 477, 477ఏ, అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 13 (2), ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13 (1) డి , అక్రమాస్తులు కూడ బెట్టడం, నేరాలకు పాల్పడ్డారని జగన్ పై సీబీఐ చార్జిషీట్ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్) లో పేర్కొన్నది. వీటి పై హాంకాంగ్, సింగపూర్, మారిషస్, లగ్జెంబర్గ్, బ్రిటీష్ వర్జీనియా ఐలాండ్ వంటి ఆరు దేశాలకు లెటర్ ఆఫ్ రొగేటరీ పంపారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలకు ఆయన అఫిడవిట్ అద్దం పడుతుంది. సీబీఐ, ఈడీ వేసిన 17 చార్జి షీట్లలో మొత్తం 31 కేసులు జగన్ నేర చరిత్ర. 47 పేజీల అఫిడ విట్ లో 18 పేజీలు ఆర్థిక నేరాల చిట్టానే. 108 మంది వ్యక్తులు, 100 కు పైగా కంపెనీలు, 4 గురు మంత్రులు, 10 మంది ఐఏఎస్ అధికారులు, 5 గురు ఉన్నతాధికారుల గూడుపుఠాణీ తో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణం అది. జగన్ అవినీతి పై దేశ, విదేశాల్లో చర్చోపచర్చలు జరిగాయి. స్వతంత్ర భారత దేశంలో ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కోనన్ని అవినీతి కేసుల ఉన్న వ్యక్తి జగన్. న్యాయ ప్రక్రియను అడ్డుకొంటూ 3014 సార్లు కోర్టు వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకొంటున్న జగన్ రెడ్డి పత్రిక బుద్ధి, జ్ఞానం లేకుండా చంద్రబాబు పై ఇష్టాను సారం రోత రాతలు రాస్తోంది.

# టీడీపీ అంటేనే బీసీల పార్టీ !

- జగన్ బీసీల పాలిట నయవంచకుడు
- బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీనే...
- త్వరలోనే బీసీల రక్షణకు చట్టం తీసుకొస్తాం
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ

**పుట్టపర్తి (చైతన్యరథం) :** టీడీపీ అంటనే బీసీల పార్టీ అని, జగన్ బీసీల నయవంచనకు గుచి చేశాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు పెద్దపీట వేసిందే టీడీపీనే అని త్వరలోనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని అన్నారు. జయహొ బీసీ కార్యక్రమంలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని ఓడి చెరువు మండల కేంద్రంలో నిర్వహించిన జయహొ బీసీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ హయాంలో బీసీలకు రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసీపీ దుర్మార్గమైన పాలనలో బీసీల నయవంచకుడుగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. బీసీ కులాలకు జగన్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34 శాతం బీసీలకు ఉన్న రిజర్వేషన్లు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పది శాతం కోత విధించి 24 శాతానికి తగ్గించి సుమారు 16 వేల 800 మందికి రాజ్యాంగబద్ధంగా రావలసిన బీసీ పదవులను రద్దు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 75 మంది బీసీ నాయకులపై దాడులు చేసి 25 వేల మంది బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ లేకుండా చేశారని, రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేసిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో తనకు ఇన్ని పదవులు వచ్చాయంటే అది బీసీల కృషితోనే అని, తన ప్రాణం ఉన్నంత వరకు చంద్రబాబు బంటుగా టీడీపీలోనే కొనసాగుతానని పల్లె వెల్లడించారు. కొందరు నా ఎదుగుదలను జీర్ణించుకోలేక పార్టీ మారుతున్నాడనీ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

2024 ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్న ఆయన... నియోజకవర్గంలో అన్ని కులాలకు, వర్గాలకు సమన్యాయం చేస్తామన్నారు. వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఎన్నికల ముందు చెరువులకు శంకుస్థాపన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని, గంపెడు మట్టి కూడా రోడ్ల పై వేయలేని ఈ దద్దమ్మ 193 చెరువులకు నీళ్ళు ఇచ్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, కుంటిమద్ది రంగయ్య, బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్ట ఓబుల్ రెడ్డి, అంజనప్ప, పొగాకు షఫీ, డాక్టర్ జాకీర్, పీట్ల సుధాకర్, జనసేన నియోజకవర్గ నాయకుడు అబ్దుల్లా, టీడీపీ కన్వీనర్లు మైలే శంకర్, విజయకుమార్ తదితులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం!



- రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి
- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

**గిద్దలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంతోపాటు గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బెస్తవారిపేట పట్టణంలో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ - జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. నాడు తెలుగుదేశం హయాంలో తాను ఎంతో అభివృద్ధి చేశానని, ప్రతివీధిలో సిమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యం, అర్హులైన పేదలకు పక్కా గృహాలు, పెన్షన్లు, అనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొన్ని కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, మండల కేంద్రాల్లో బీసీ భవనాలు, కాపు భవనాలు, షాదీఖానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించానని అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రభుత్వ భూములను, పేదల భూములను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని, ఈ నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గిద్దలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ప్రతి ఒక్కరూ టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతుగా నిలచి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల సైదులు, ప్రధాన కార్యదర్శి ముప్పూరి రాము, మండల టీడీపీ అధ్యక్షులు సారెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, బీసు అరుణ్ కుమార్, చింతలబోయిన సుబ్రహ్మణ్యం, బోయిళ్ల రోషన్ బాబు, దూదేకుల ఆదాం, దూదేకుల మాబు, నల్లకాల్వ శేషయ్య, అవ్వారి రామకృష్ణ, పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, అనుమల కిషోర్, దూదేకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యస్ఫూర్తి ప్రధాతకు వాడవాడలా ఘన నివాళి

చైతన్యరథం



సత్తెనపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటానికి కన్నా నివాళి



గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్‌కు టీడీపీ నేతల నివాళి



సర్వేపల్లిలో నివాళులర్పిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



మడకశిరలో అన్నగారికి శ్రేణుల ఘన నివాళి



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేస్తున్న భూమా అఖిల ప్రియ



నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న చదలవాడ, తదితరులు



ఒంగోలులో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు



పూతలపట్టులో నివాళులర్పిస్తున్న కలికిరి మురళీమోహన్



రాజంపేట పార్లమెంట్ పరిధిలో పేదలకు అన్నదానం చేయిస్తున్న టీడీపీ
రీగల్ సెల్ సుబ్బయ్య



ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా భీమవరంలో పేదలకు బట్టలు పంపిణీ
చేస్తున్న మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి



ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలంలో ఎన్టీఆర్
చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొల్లినేని వెంకటరామారావు



కోవూరులో పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



విజయవాడలో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న బొండా ఉమా



పెదకూరపాడులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

# నిత్యస్ఫూర్తి ప్రదాతకు వాడవాడలా ఘన నివాళి


గుంటూరులో డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


విజయవాడలో పేదలకు దుస్తుల పంపిణీ చేస్తున్న కేశినేని చిన్ని, యేదుపాటి రామయ్య దంపతులు


నివాళులర్పిస్తున్న బుద్దా వెంకన్న, నాగుల్ మీరా


జగ్గయ్యపేటలో 5654వ రోజు అన్నదానం చేస్తున్న కార్యకర్తలు


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నసీర్ ఆధ్వర్యంలో నివాళి


నందిగామలో శ్రేణులతో కలిసి నివాళులర్పిస్తున్న తంగిరాల సౌమ్య


తిరుపతిలో నివాళులర్పిస్తున్న సుగుణమ్మ, పనబాక లక్ష్మీ


ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కే.ఎస్ జవహర్, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, మద్దిపాటి వెంకటరాజు


ఆదిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో ఘన నివాళి


పాలకొల్లులో ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తున్న నిమ్మల రామానాయుడు, అంగర రామ్మోహన్ తదితరులు



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పేదలకు భోజనం వడ్డిస్తున్న కోవెలమూడి రవీంద్ర


అవనిగడ్డలో ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు


తిరుపతిలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న తెలుగుయువత నేతలు


పల్లె రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళి


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి పరిటాల సునీత


ఐటీ ఉద్యోగి
సంక్రాంతి అనుభవం
పండక్కి ఏపీ వెళ్లే ముందు
ఏపీ నుంచి తిరిగి వచ్చేటప్పుడు
బరిలో నిలిచిన పందెం కోడికి, ఆంధ్రా రోడ్డుపై
ప్రయాణించినోడికి గాయాలు మామూలే బ్రో!